# మెలకువలు పెంపొందించేలా 'టాస్క్' ప్రణాళిక

**నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే:** డిగ్రీ చదువుతున్న విద్యార్థుల్లో వివిధ రకాల మెలకువలు, నైపుణ్యాలు పెంపొందించేలా 'టాస్క్' (తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్, నాలెడ్) పనిచేస్తుందని, సంస్థ జోనల్ సమన్వయకర్త దీప అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తమ అభీష్టానికి అనుగుణంగా కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు, వారి అర్హతకు అనుగుణంగా ఉద్యోగాలు చేసేందుకు ఉపయోగపడేరీతిలో భావ వ్యక్తీకరణను మెరుగుపర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల స్థాయిని బట్టి అవసరమైన రీతిలో నైపుణ్యాలను పెంపొందించడం, వివిధ కంపెనీల సహకారంతో ఉద్యోగాలు కల్పించడానికి టాస్క్ సహకరిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 300, బీసీలు రూ. 600 చొప్పున చెల్లించి టాస్క్‌లో సభ్యత్వం పొందాలని సూచించారు. కెరీర్ గైడెన్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో



**మాట్లాడుతున్న దీప**

ప్రిన్సిపల్ జె.భీమారావు, వైస్ ప్రిన్సిపల్ అరుణ్‌కుమార్, కెరీర్ గైడెన్స్ విభాగం సమన్వయకర్తలు పి.జి.రెడ్డి, ఆర్.నాగేశ్వర్, అధ్యాపకులు సుజాత, రవికుమార్, నర్సయ్య, సరితారాణి, శ్రీనివాస్, ఓంప్రకాశ్, నాహెదా, అఫ్రిన్, సత్యనారాయణ పాల్గొన్నారు.